RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక




హైదరాబాద్ | ఆదివారం 2-8-2026 | సంచిక: 13 | సంఖ్య: 305 పేజీలు: 8 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి



భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్..

## వైసీపీ ఆసక్తికర ట్వీట్

ప్రాజెక్టుకు పునాది వేసింది జగనే అన్న వైసీపీ

అన్ని అనుమతులు జగన్ హయాంలోనే సాధించామని వెల్లడి

ప్రాజెక్టు విజయంలో చంద్రబాబు పాత్ర లేదన్న వైసీపీ

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఇవాళ ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమయింది. మరోవైపు, ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంపై వైసీపీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. భోగాపురం ఎయిర్‌పోర్టు సాకారమవ్వడంపై మాజీ సీఎం జగన్ తరఫున ప్రజలకు వైసీపీ ధన్యవాదాలు తెలిపింది. ఈ ప్రాజెక్టుకు పునాది వేసి, కల నుంచి నిజం దిశగా నడిపించిన నాయకుడు

2లో

## సీఐఐ ప్రతినిధుల సమావేశం..

2లో

చంద్రబాబును గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం సురక్షితమన్న రేవంత్ రెడ్డి

గత ప్రభుత్వాల మంచి విధానాలను కొనసాగిస్తామన్న ముఖ్యమంత్రి

చంద్రబాబు, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రస్తావన

రాష్ట్రానికి 3 బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, 2 కొత్త ఎయిర్‌పోర్టులు

అమెజాన్, అదానీ గ్రూపుల భారీ పెట్టుబడుల వెల్లడి



## హైడ్రా పనులతో మారిన రూపు.. నిండుకుండలా ఉప్పల్ నల్లచెరువు

భారీ వర్షాలతో పూర్తిగా నిండిపోయిన చెరువు

రూ. 20 కోట్లతో హైడ్రా చేపట్టిన అభివృద్ధి పనుల సత్ఫలితం

మురుగునీరు కలవకుండా ప్రత్యేక కాలువ నిర్మాణం

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అధికారుల ప్రణాళిక

## నాపై కోపంతోనే సొరంగం ఆపారు

కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్

తనపై కోపంతోనే కేసీఆర్ ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని ఆపారని మంత్రి ఆరోపణ

సొరంగం పూర్తయితే 4 లక్షల ఎకరాలకు నీరందేదని వ్యాఖ్య

రూ.300 కోట్లతో పనులు మళ్లీ ప్రారంభించామని వెల్లడి

2028 జూలై నాటికి సొరంగం పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ

క్షమాపణ చెప్పాలంటూ కేసీఆర్, కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు

## రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..!

మూడు నెలల బియ్యం ఒకేసారి.. కానీ ఈ నిబంధన తప్పనిసరి

ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ

ప్రతి కుటుంబ సభ్యుడి ఈ-కేవైసీ పూర్తి చేస్తేనే మూడు నెలల బియ్యం

ఈ-కేవైసీ కోసం వెంటనే రేషన్ దుకాణాలను సంప్రదించాలని అధికారుల సూచన

చిన్నారులకు ఐరిస్ పరికరం ద్వారా ఈ-కేవైసీ సౌకర్యం

పెండింగ్ లబ్ధిదారులను గుర్తించి సమాచారం ఇవ్వాలని డీలర్లకు ఆదేశాలు

గ్రామాల్లో మైక్ అనౌన్స్‌మెంట్‌లతో విస్తృత ప్రచారం నిర్వహించనున్న అధికారులు

**మెదక్, ఆగస్టు 1:** రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్-2026 నెలలకు సంబంధించిన మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు మెదక్ జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద వెల్లడించారు.

జిల్లాలోని అన్ని ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ఈ పంపిణీ కొనసాగుతున్నందున అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే, మూడు నెలల బియ్యం





## భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు మణిహారం..

సరికొత్త చరిత్రకు నాంది పలికాం: సీఎం చంద్రబాబు

ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్ర ప్రారంభమైందన్న సీఎం చంద్రబాబు

భోగాపురం ఎయిర్‌పోర్టును ఉత్తరాంధ్రకు మణిహారంగా అభివర్ణన

భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నట్లు వెల్లడి

అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారన్న సీఎం

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారం లాంటిదని, ఈ ప్రాంత దశ, దిశను మార్చే శక్తి దీనికి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో 'అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం' ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు.

2లో





## అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్..

స్పీకర్ ఛాంబర్‌లో కమిటీ కీలక భేటీ

అసెంబ్లీలో వ్యక్తిగత దూషణలు, విద్వేష ప్రసంగాలకు అడ్డుకట్టే లక్ష్యం

స్పీకర్ ఛాంబర్‌లో సెలెక్ట్ కమిటీ కీలక సమావేశం

వారం రోజుల్లో మరోసారి సమావేశం కానున్న కమిటీ

అన్ని రాజకీయ పార్టీలతో పాటు నిపుణుల అభిప్రాయాలు సేకరిస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

2లో

## తెలంగాణ పోలీస్ నియామకాలకు షెడ్యూల్ విడుదల..

ఆగస్టు 19 నుంచి దరఖాస్తులు

రాష్ట్రవ్యాప్తంగా 7,437 పోలీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల

ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, ఆగస్టు : తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం

2లో



నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# సీఐఐ ప్రతినిధుల సమావేశం..

పెట్టుబడులకు తెలంగాణ అత్యంత సురక్షితమైన, అనుకూలమైన రాష్ట్రమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) నార్తర్న్ రీజనల్ కౌన్సిల్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "నాయకులు, పార్టీలు మారవచ్చు కానీ, గత ప్రభుత్వాలు చేపట్టిన మంచి పనులను మేం కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు హయాంలో బిల్ గేట్స్, బిల్ క్లింటన్ వంటి అంతర్జాతీయ ప్రముఖులను హైదరాబాద్‌కు రప్పించి పెట్టుబడులను ఆకర్షించిన తీరును ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలోనే




అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వంటి ప్రాజెక్టులు సాకారమయ్యాయని తద్వారా ఫార్మా ఐటీ రంగాలు మరింత విస్తరించాయని తెలిపారు. తమ పోటీ పొరుగు రాష్ట్రాలతో కాదని, తయారీ రంగంలో చైనా, జపాన్, జర్మనీ వంటి దేశాలతో పోటీ పడుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నగరాల పరంగా టోక్యో, న్యూయార్క్ వంటి అంతర్జాతీయ నగరాలతో పోటీ పడుతున్నామని ఆయన అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. కేంద్రం ప్రకటించిన ఏడు బుల్లెట్ రైలు ప్రాజెక్టుల్లో మూడు (శంషాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరు) తెలంగాణకు రానున్నాయని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా తరలివస్తున్నాయని, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుకు సుమారు 200 కంపెనీలు ముందుకు వచ్చాయని సీఎం తెలిపారు. డేటా సెంటర్ల స్థాపన కోసం అమెజాన్ సంస్థ రూ.1 లక్ష కోట్లు, అదానీ గ్రూప్ రూ.35,000 కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయని వివరించారు. ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీకి ప్రపంచ ప్రఖ్యాత 500 కంపెనీలను తీసుకురావడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తెలంగాణ పోలీస్ నియామకాలకు షెడ్యూల్ విడుదల..

శుభవార్త తెలిపింది. రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో మొత్తం 7,437 ఖాళీల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తుల షెడ్యూల్‌ను ఖరారు చేసింది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేసింది. పోలీస్ శాఖతో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖల్లోని ఖాళీలను ఈ నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేయనున్నారు. మొత్తం ఖాళీల్లో అత్యధికంగా కానిస్టేబుల్ పోస్టులే ఉన్నాయి. పోస్టుల వారీగా సివిల్ ఎస్సై--148, ఏఆర్ ఎస్సై--14, టీజీఎస్పీ ఏఆర్ ఎస్సై--12, ఎస్ఏఆర్ సీపీఎల్ ఎస్సై--3, ఫింగర్ ప్రింట్ బ్యూరో ఏఎస్సై--23, సివిల్ కానిస్టేబుల్--3,697, ఏఆర్ కానిస్టేబుల్--1,052, ఎస్ఏఆర్ సీపీఎల్ కానిస్టేబుల్--24, కానిస్టేబుల్ (డ్రైవర్)--20, కానిస్టేబుల్ (మెకానిక్)--7 ఖాళీలు ఉన్నాయి. మిగతా పోస్టులు ఎస్పీఎఫ్, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం తదితర వివరాలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని టీఎస్ఎల్‌పీఆర్‌బీ సూచించింది.

## హైడ్రా పనులతో మారిన రూపు.. నిండుకుండలా ఉప్పల్ నల్లచెరువు



హైదరాబాద్‌లోని ఉప్పల్ నల్లచెరువు నిండుకుండను తలపిస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ చెరువు జలకళను సంతరించుకుంది. గతంలో ఆక్రమణలు, మురుగునీటి ప్రవాహంతో కళావిహీనంగా మారిన ఈ చెరువు, హైడ్రా చేపట్టిన పునరుద్ధరణ చర్యలతో పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. సుమారు రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో హైడ్రా అధికారులు చెరువు అభివృద్ధి పనులను చేపట్టారు. ఇందులో భాగంగా చెరువు శిఖం భూమిలోని ఆక్రమణలను తొలగించారు. పరిసర ప్రాంతాల్లో నుంచి వరద నీరు సులభంగా చెరువులోకి చేరేలా రెండు కొత్త ఇన్‌లెట్లను నిర్మించారు. అదే సమయంలో, మురుగునీరు చెరువులో కలవకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రత్యేక డైవర్షన్ కాలువను ఏర్పాటు చేశారు. చెరువు గరిష్ట స్థాయికి చేరినప్పుడు అదనపు నీరు సాఫీగా బయటకు వెళ్లేలా ఔట్‌లెట్లను ఆధునికీకరించారు. ఈ నీరు నేరుగా మూసీ నదిలో కలిసేలా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. దీనివల్ల ఉప్పల్ ప్రాంతంలో వరద ముప్పు గణనీయంగా తగ్గనుంది. ఈ చెరువును కేవలం నీటి వనరుగానే కాకుండా, భవిష్యత్తులో ఆహ్లాదకరమైన పర్యాటక, విహార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## హైదరాబాద్ జూ పార్క్ టికెట్ ధరల పెంపు నేటి నుంచే.. ఎంత పెరిగాయంటే?

**పెద్దలకు ఎంట్రీ టికెట్ రూ.120, పిల్లలకు రూ.60కి పెంపు**

**సఫారీ, టాయ్ ట్రైన్, ఇతర సేవల ఛార్జీలు కూడా అధికం**

**ఒక్కో సేవపై రూ. 5 నుంచి రూ. 15 వరకు పెంపు**

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ సందర్శకులకు అధికారులు ముఖ్య గమనిక జారీ చేశారు. జూ పార్క్ ప్రవేశ రుసుముతో పాటు ఇతర సేవల చార్జీలను పెంచుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సవరించిన ధరలు నేటి (ఆగస్టు 1) నుంచి అమల్లోకి వచ్చాయి. తాజా ధరల పెంపుతో జూ పార్క్ సందర్శన సామాన్యులకు మరింత భారం కానుంది. పెంచిన ధరల ప్రకారం, పెద్దలకు ప్రవేశ టికెట్ ధరను రూ. 100 నుంచి రూ. 120కి, పిల్లలకు రూ. 50 నుంచి రూ. 60కి పెంచారు. జూలో అత్యంత ఆదరణ పొందే సఫారీ చార్జీలు కూడా పెరిగాయి. ఏసీ సఫారీ టికెట్ ధర రూ. 150 నుంచి రూ. 165కి, నాన్-ఏసీ సఫారీ టికెట్ ధర రూ. 100 నుంచి రూ. 110కి చేరింది. ఇక బ్యాటరీ వాహనాల్లో ప్రయాణించేందుకు పెద్దలకు టికెట్ ధర రూ. 120 నుంచి రూ. 135కి, పిల్లలకు రూ. 70 నుంచి రూ. 75కి పెరిగింది. అలాగే టాయ్ ట్రైన్ టికెట్ ధర పెద్దలకు రూ. 80 నుంచి రూ. 90కి, పిల్లలకు రూ. 40 నుంచి రూ. 45కి సవరించారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్రకు మణిహారం..



ఒకప్పుడు ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదంటూ అవహేళన చేసిన వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారని, కానీ నేడు ఇక్కడకు ఎయిర్‌బస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి అడ్డుపడిన శక్తులను ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఈ విమానాశ్రయానికి భూములిచ్చిన రైతులు ఉత్తరాంధ్ర కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని చంద్రబాబు ప్రశంసించారు. "రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నేను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చాం. ఆ హామీని నిలబెట్టుకున్నాం" అని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర శక్తికి నిదర్శనంగా నిలిచే ఈ విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం గర్వకారణమని అన్నారు. ఉత్తరాంధ్ర వాసి జీఎమ్మార్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించడం, దీనికి తొలి అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఈ ప్రాంతం వారే కావడం విశేషమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల పూర్తిపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, 2028 నాటికి రాజధాని అమరావతి తొలి దశ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు సెంటిమెంట్‌ను కాపాడింది, రైల్వే జోన్, పోలవరం, అమరావతికి నిధులు ఇచ్చింది ప్రధాని నరేంద్ర మోదీనే అని కొనియాడారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో తెలంగాణ దశ మారినట్లే, భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రెండేళ్లలో ప్రధాని సహకారంతో ఉత్తరాంధ్రలో రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులతో 189 ప్రాజెక్టులు తీసుకొస్తామని, తద్వారా 5.57 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రూ.2784 కోట్లతో 8 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామని, 65 ఏళ్లుగా పెండింగులో ఉన్న నేరడి బ్యారేజీకి సైతం అనుమతులు వచ్చాయని తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు బీచ్ కారిడార్ నిర్మించి, టూరిజం, ఫార్మా రంగాలను అభివృద్ధి చేసి ఉత్తరాంధ్ర స్వరూపాన్ని మారుస్తామన్నారు. త్వరలోనే ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకు వలసలు వచ్చే రోజులు వస్తాయని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

## రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్..!

పొందాలంటే రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడి ఈ-కేవైసీ (వ-ఖజ) పూర్తి చేసి ఉండటం తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని వారు వెంటనే సమీపంలోని రేషన్ దుకాణాన్ని సంప్రదించాలని కోరారు. చిన్నారుల ఈ-కేవైసీని ఐరిస్ (Iris) పరికరం ద్వారా నమోదు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ-కేవైసీ పూర్తి చేయడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి ఎలాంటి ఆటంకం లేకుండా అందుతుందని అధికారులు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి వ్యక్తిగతంగా సమాచారం అందించాలని ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో మైక్ అనౌన్స్‌మెంట్‌ల ద్వారా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ, ఈ-కేవైసీపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. రేషన్ బియ్యం పంపిణీతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను సమాంతరంగా కొనసాగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద ఆదేశించారు.

## అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలకు చెక్..

హైదరాబాద్, ఆగస్టు 1: తెలంగాణ అసెంబ్లీలో విద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో సెలెక్ట్ కమిటీ చైర్మన్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన శనివారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవ లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్‌రావు తదితరులు హాజరయ్యారు. సమావేశంలో అసెంబ్లీలో విద్వేష ప్రసంగాలను అరికట్టేందుకు రూపొందిస్తున్న ప్రతిపాదిత క్రైమ్ అండ్ హేట్ స్పీచ్ బిల్లుపై విస్తృతంగా చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. సభ్యులు భావప్రకటనా స్వేచ్ఛను వినియోగించుకునే హక్కు కలిగి ఉన్నప్పటికీ, వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు, విద్వేషపూరిత ప్రసంగాలను నిరోధించేలా సమర్థవంతమైన చట్టాన్ని తీసుకురావడమే కమిటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు కమిటీ నివేదికను సిద్ధం చేసి సభకు సమర్పించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. వారం రోజుల్లో మరోసారి సమావేశమై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, న్యాయ నిపుణులు, సామాజిక ప్రముఖుల సూచనలను పరిగణనలోకి తీసుకుని నివేదికకు తుదిరూపు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ చట్టం ఎవరి భావప్రకటనా స్వేచ్ఛను హరించేందుకు కాదని, శాసనసభ గౌరవాన్ని కాపాడడంతో పాటు ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గౌరవాన్ని పరిరక్షించడమే దీని లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై ఉన్న రాజకీయ కక్షతోనే శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనులను గతంలో కేసీఆర్ ఉద్దేశపూర్వకంగా విస్మరించారని ఆయన ఆరోపించారు. శనివారం నల్గొండ జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించిన మంత్రి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, "2007లోనే అమెరికా నుంచి యంత్రాలు తెప్పించి సొరంగం పనులు ప్రారంభిస్తే, కేవలం నాకు పేరు వస్తుందనే దురుద్దేశంతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక వాటిని నిలిపివేశారు. అప్పట్లో ఆ పనులను కొనసాగించి ఉంటే రూ.1,000 కోట్లతో రెండేళ్లలోనే పూర్తయ్యేవి. నేను ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేసీఆర్ కనికరించలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. సొరంగం పనులు పూర్తయి ఉంటే, ప్రస్తుత కరవు పరిస్థితుల్లోనూ నల్గొండ ప్రాంతంలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, తాము అమెరికాకు వెళ్లి కాంట్రాక్టర్‌కు రూ.300 కోట్లు చెల్లించి పనులను పునరుద్ధరించామని తెలిపారు. వచ్చే రెండేళ్లలో సొరంగం పనులు పూర్తి చేసి, రెండు పంటలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. 2028 జూలై నాటికి ఈ సొరంగాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయనందుకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. వారి వైఫల్యం వల్లే ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారని, అందుకే గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని వ్యాఖ్యానించారు. రానున్న ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

### భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్.. వైసీపీ ఆసక్తికర ట్వీట్

ఎవరో రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా తెలుసని పేర్కొంది. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి నాయకులు ఎలాంటి పాత్ర లేకుండానే మొత్తం క్రెడిట్ వారి ఖాతాలో వేసుకునేందుకు తాపత్రయపడుతున్నారని తీవ్రంగా ఆరోపించింది. జగన్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం రూ.1,200 కోట్లు ఖర్చు చేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామని తెలిపింది. నిర్వాసిత కుటుంబాలకు పరిహారం చెల్లించడంలో తమ ప్రభుత్వమే ముందడుగు వేసిందని స్పష్టం చేసింది. ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కీలక పర్యావరణ, విమానయాన అనుమతులను జగన్ హయాంలోనే వేగవంతంగా సాధించామని తెలిపింది. ఎయిర్‌పోర్టు అనుసంధానతకు అవసరమైన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు నాటి జగన్ ప్రభుత్వమే శ్రీకారం చుట్టిందని, అందువల్ల ఈ ప్రాజెక్టు విజయంలో చంద్రబాబు పాత్ర ఏమీ లేదని విమర్శించింది. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి

# .'వాట్సాప్ అంకుల్స్‌పై ఇన్‌స్టా పిల్లలు గెలిచారు': కేటీఆర్

## వచ్చే ఎన్నికల్లో 50 శాతానికి పైగా జెన్-జీ ఓటర్లే కీలకం: కేటీఆర్

## సోషల్ మీడియా వల్లే పాలకుల్లో జవాబుదారీతనం పెరిగిందని వ్యాఖ్య

హైదరాబాద్, ఆగస్టు 1

**రానున్న ఎన్నికల్లో 50 శాతానికి పైగా జెన్-జీ తరం ఓటర్లే కీలక పాత్ర పోషించనున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మారుతున్న రాజకీయ ధోరణులు, యువత ప్రభావం, సోషల్ మీడియా పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల నీట్ పరీక్ష వ్యవహారంపై జరిగిన ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, 'వాట్సాప్ అంకుల్స్‌తో జరిగిన పోరులో ఇన్‌స్టా పిల్లలు గెలిచారు' అని వ్యాఖ్యానించారు. యువత కొత్త తరహాలో తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తోందని, డిజిటల్ వేదికల ద్వారా ప్రజాభిప్రాయం బలంగా వినిపిస్తోందన్నారు.**



ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా పాలకుల్లో జవాబుదారీతనాన్ని పెంచిందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. నేటి యువత వార్తాపత్రికలు, టెలివిజన్ కంటే డిజిటల్ వేదికలనే ఎక్కువగా వినియోగిస్తోందని, ముఖ్యంగా 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసు గల వారు వార్తలను కూడా రీల్స్ రూపంలోనే వీక్షిస్తున్నారని పేర్కొన్నారు. మారుతున్న ఈ పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ వ్యవస్థలు, నాయకులు కూడా తమ కమ్యూనికేషన్ విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# ప్రాణదాతగా హైదరాబాద్ మెట్రో..

## 25 నిమిషాల్లో అవయవాల తరలింపు

## గచ్చిబౌలి నుంచి సికింద్రాబాద్‌కు గ్రీన్ ఛానెల్ ద్వారా గుండె, ఊపిరితిత్తుల రవాణా

## 14 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 25 నిమిషాల్లో పూర్తి చేసిన హైదరాబాద్ మెట్రో

హైదరాబాద్, ఆగస్టు 1: అత్యవసర అవయవ మార్పిడిలో హైదరాబాద్ మెట్రో మరోసారి కీలక పాత్ర పోషించింది. గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రి నుంచి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి గుండె, ఊపిరితిత్తులను ప్రత్యేక గ్రీన్ ఛానెల్ ద్వారా వేగంగా తరలించి ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో భాగస్వామ్యమైంది. రోడ్డు మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఉండటంతో మెట్రో అధికారుల సహకారాన్ని వైద్య బృందం కోరగా, వారు వెంటనే స్పందించి ప్రత్యేక గ్రీన్ ఛానెల్‌ను ఏర్పాటు చేశారు. దీంతో సుమారు 14 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 25 నిమిషాల్లోనే పూర్తి చేసి అవయవాలను సురక్షితంగా కిమ్స్ ఆసుపత్రికి చేరవేశారు. అత్యవసర వైద్య సేవలకు అవసరమైన సమయాన్ని ఆదా చేయడంలో మెట్రో కీలక పాత్ర పోషించిందని వైద్యులు తెలిపారు. భవిష్యత్తులో కూడా అవయవ మార్పిడి సహా ప్రాణరక్షణకు సంబంధించిన అత్యవసర సేవలకు పూర్తి సహకారం అందిస్తామని హైదరాబాద్ మెట్రో అధికారులు వెల్లడించారు. సకాలంలో స్పందించి గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయడంతో అవయవాల తరలింపు విజయవంతంగా పూర్తికావడంపై వైద్య వర్గాలు, ప్రజలు మెట్రో అధికారులను అభినందించారు.





# విభా స్కూల్‌లో ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం విజయవంతం




విద్యార్థుల ఆరోగ్యమే వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది అనే లక్ష్యంతో విభా స్కూల్, మెడికవర్ హాస్పిటల్స్, క్లోవ్ డెంటల్ మరియు మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 1, 2026 (శనివారం) న పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక హెల్త్ చెక్-అప్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ శిబిరంలో విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, క్లోవ్ డెంటల్ వైద్యులచే దంత పరీక్షలు, మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సంయుక్త నాగోజు మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం మరియు చిన్న వయస్సులోనే ఆరోగ్య సమస్యలను గుర్తించడం ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మెడికవర్ హాస్పిటల్స్, క్లోవ్ డెంటల్, మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ వైద్య బృందాలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు పాఠశాల యాజమాన్యం ఎంతో అభినందించారు.

# ఆడపిల్ల పెళ్ళికి అందని కళ్యాణ లక్ష్మి.....




వంగూర్ **ఆగస్టు 1(నేటి ప్రస్థానం):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు అందలేదని వంగూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి మండలంలో ఆడపిల్లల కళ్యాణ లక్ష్మి చెక్కుల సంతకాల విషయంలో స్థానిక ఎమ్మెల్యే సంతకాలు పెట్టకపోవడంపై మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు అభ్యంతర వ్యక్తం చేశారు . వారు శనివారం మీడియాతో మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి చేక్కుల పై సంతకం పెట్టమని స్థానిక ఎమ్మెల్యేను అడిగితే తరువాత పెడతాను అని ఎమ్మెల్యే దాటవేస్తున్నారు అని వంగూరు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని వారు పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించి కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు అందరికీ అందేలా చూడాలని సర్పంచులు కోరారు. స్టేట్ ఫైనాన్స్ కమీషనర్ నుండి రావాల్సిన గ్రాంట్ ను వెంటనే గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని బి ఆర్ ఎస్ సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిండి చింతపల్లి సర్పంచ్ రామ్ భీష్మ, గాజర సర్పంచ్ శ్రీపతిరావు.పోల్కంపల్లి సర్పంచ్ అంకు నారమ్మ, నిజామాబాద్ సర్పంచ్ లక్ష్మమ్మ, ఉల్పర సర్పంచ్ కృష్ణయ్య, జాజాల సర్పంచ్ జిలకర కాశమ్మ .సర్వారెడ్డిపల్లి తండా సర్పంచ్ జీవన్. బి.ఆర్.ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు నాయకులు,గణేష్ రావు.మంద రాజేందర్ రెడ్డి.అంకు సురేందర్. అంకురి ఆంజనేయులు. ఎల్లా గౌడ్.పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు

**రామకృష్ణాపూర్:** వర్షాల కారణంగా దెబ్బతిన్న రామకృష్ణాపూర్ జాతీయ రహదారి--363 సర్వీస్ రోడ్డు, కల్వర్టును పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో వక్రీకరించి దుష్ప్రచారం చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ మండిపడ్డారు.శనివారం దుబ్బపల్లి వద్ద కల్వర్టును పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమస్య తీవ్రతను కేంద్ర రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు స్పష్టమైన ఫొటోలు తీయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ఫొటోగ్రాఫర్‌కు సూచించారని తెలిపారు. అయితే ఆ వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా కత్తిరించి రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.గతంలో కమిషన్ల కోసం రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేసిన బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు విమర్శించే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి వివేక్ వెంకటస్వామి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు ఇటువంటి దుష్ప్రచారాలను నమ్మబోరని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మొట్టే సుధాకర్, మాజీ జెడ్పీటీసీ యాకూబ్ ఆలీ పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజా అభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నాయకత్వానికి వారు సూచించారు.




# ధరణి అక్రమాలపై ఫాస్ట్‌ట్రాక్ విచారణ.. మంత్రి పొంగులేటి

## ధరణి భూ అక్రమాలపై వేగవంతమైన విచారణ

## 'భూధార్'తో ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక గుర్తింపు

## అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

హైదరాబాద్, ఆగస్టు 1: గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ అక్రమాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపడుతోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన భూ లావాదేవీలన్నింటినీ పరిశీలించి, ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారణ పూర్తి చేస్తామని చెప్పారు. పేదల భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో 'భూధార్' గుర్తింపు సంఖ్య కేటాయించనున్నట్లు వెల్లడించారు. అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి త్వరలో సమగ్ర విధానాన్ని తీసుకురానున్నట్లు తెలిపారు.

# సచివాలయంలో లైంగిక వేధింపుల ఆరోపణలు.. అధికారి జీఏడీకి సరెండర్

## మహిళా అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఫిర్యాదుతో చర్యలు

## ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిని జీఏడీకి సరెండర్ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 1: తెలంగాణ సచివాలయంలో లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపాయి. సచివాలయంలో పనిచేస్తున్న ఓ మహిళా అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌కు అదే విభాగానికి చెందిన ఓ సెక్షన్ ఆఫీసర్ నుంచి లైంగిక వేధింపులు ఎదురయ్యాయని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ మేరకు బాధిత మహిళ నేరుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ)కి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఫిర్యాదును చీఫ్ సెక్రటరీ తీవ్రంగా పరిగణించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై గతంలో కోర్టు ధిక్కరణతో పాటు ఇతర ఆరోపణలు కూడా ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారిని వెంటనే ఆ శాఖ నుంచి తప్పించి జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ)కు సరెండర్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ఘటనపై విచారణ కొనసాగుతోందని, విచారణ నివేదిక ఆధారంగా తదుపరి పరిపాలనా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.



# ప్రయాణికులు ఫుల్.. వసతులు నిల్..

## మెట్రో సేవలపై పెరుగుతున్న అసంతృప్తి

**రద్దీ వేళల్లో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు**

**లిఫ్టులు, ఎస్కలేటర్లు, పార్కింగ్ సమస్యలపై విమర్శలు**

**చార్జీలకు తగ్గ సేవలు లేవంటున్న ప్రయాణికులు**

హైదరాబాద్, ఆగస్టు 1: హైదరాబాద్ మెట్రోలో రోజురోజుకూ పెరుగుతున్న రద్దీతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీక్ అవర్స్‌లో అదనపు బోగీలు, రైళ్ల ఫ్రీక్వెన్సీ పెంచకపోవడంతో బోగీల్లో రద్దీ అధికమవుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు మెట్రో స్టేషన్లలో లిఫ్టులు, ఎస్కలేటర్లు సరిగా పనిచేయకపోవడం, పార్కింగ్ సదుపాయాల కొరత, టికెట్ కౌంటర్ల వద్ద భారీ క్యూలు నిత్యకృత్యంగా మారాయని అంటున్నారు.టికెట్ ధరలు పెంచుతున్నప్పటికీ సేవల్లో ఆశించిన మెరుగుదల కనిపించడం లేదని, సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికుల భద్రత, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు..

**అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం**

**ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు**

**ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**

**తల్లిపాల ప్రాముఖ్యతపై ఇంటింటి ప్రచారం**



హైదరాబాద్, ఆగస్టు 1: శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల ప్రాధాన్యాన్ని చాటిచెప్పేందుకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రయోజనాలు, పౌష్టికాహారం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించనున్నారు.గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించనున్నట్లు అధికారులు తెలిపారు.

# కొండాపూర్ కూల్చివేతలో మరో ట్విస్ట్.. చెప్పిందొకటి.. చేసిందొకటి.. హైడ్రా, రెవెన్యూ మధ్య భిన్న వాదనలు

**కొండాపూర్ కూల్చివేత వ్యవహారంలో హైడ్రా, రెవెన్యూ మధ్య విభేదాలు**

**హైకోర్టులో తహసీల్దార్ వివరణతో కొత్త మలుపు**

**ప్రభుత్వ భూమి పేరుతో ప్రైవేట్ ఆస్తి కూల్చివేతపై వివాదం**

హైదరాబాద్, ఆగస్టు 1: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్‌లో జరిగిన కూల్చివేత వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ప్రభుత్వ భూమిని పరిరక్షించడంలో భాగంగానే చర్యలు చేపట్టామని హైడ్రా పేర్కొనగా, తాము సూచించిన సర్వే నంబర్‌కు భిన్నంగా మరో భూమిలో కూల్చివేతలు జరిగాయని రెవెన్యూ అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం.

సర్వే నంబర్--60లోని తన ప్రైవేట్ భూమిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రహరీ, నిర్మాణాలను కూల్చివేశారని బాధితురాలు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా హైడ్రా, రెవెన్యూ అధికారుల వాదనలు భిన్నంగా ఉండటంతో వ్యవహారం చర్చనీయాంశమైంది.హైకోర్టు విచారణ అనంతరం హైడ్రా విడుదల చేసిన ప్రకటన కూడా వివాదానికి దారితీసింది. కూల్చివేతల సందర్భంగా బాధితులకు సమాచారం ఇవ్వలేదన్న ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది.





# 'నాపై కోపంతోనే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు నిలిపివేశారు'..

**కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి విమర్శలు**

**ఎస్ఎల్‌బీసీ సొరంగం నిలిపివేయడం రాజకీయ కక్షతోనే జరిగిందని ఆరోపణ**

**రూ.300 కోట్లతో పనులు పునఃప్రారంభించాం..**

**2028 జూలై నాటికి పూర్తి చేస్తామని మంత్రి హామీ**

హైదరాబాద్, ఆగస్టు 1:

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనపై ఉన్న రాజకీయ కక్షతోనే శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌-ఎల్‌బీసీ) సొరంగం పనులను గతంలో నిలిపివేశారని ఆరోపించారు. శనివారం నల్గొండ జిల్లాలోని పలు మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.**





2007లో అమెరికా నుంచి ప్రత్యేక యంత్రాలు తెప్పించి సొరంగం పనులు ప్రారంభించినప్పటికీ, తాను రాజకీయంగా లాభపడతాననే ఉద్దేశంతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పనులను నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. ఆ సమయంలో పనులు కొనసాగించి ఉంటే రూ.1,000 కోట్ల వ్యయంతో రెండేళ్లలోనే ప్రాజెక్టు పూర్తయ్యేదని పేర్కొన్నారు. సొరంగం అందుబాటులోకి వచ్చి ఉంటే నల్గొండ జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలోని కాంట్రాక్టర్‌కు రూ.300 కోట్లు చెల్లించి పనులను తిరిగి ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి 2028 జూలై నాటికి సొరంగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి రెండు పంటలకు సాగునీరు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్‌-ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తిలో జరిగిన జాప్యానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు కేటీఆర్, హరీశ్‌రావు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. వారి నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించడానికి ఇదే ప్రధాన కారణాల్లో ఒకటని వ్యాఖ్యానించారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**యాదాద్రి భువనగిరి** : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన. మద్రినరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబా న్ని తుమ్మల నరసయ్య సేవా సమితి పరామర్శించడం జరిగింది వారి కుటుంబానికి కీర్తిశేషులు.తుమ్మల నరసయ్యసేవా సమితి. మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్.ఆధ్వర్యంలో 5,000/ వేల రూపాయలు ఆర్థిక సాయం మరియు ఆరూరు యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్. వారి కుటుంబానికి10,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి. వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమ్రి కనకాచారి. వార్డు మెంబర్ ఆవుల బిక్షపతి.మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆవుల అంజయ్య. మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ. రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్ కుమార్. ఆవుల స్వామి. బత్తిని వెంకటేశం.సుంకి ఆనంద్. పాండాల యాదయ్య.వల్లపు నరసింహా. సంఘీ శంకరయ్య. తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన. మద్రినరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి పరామర్శించడం జరిగింది వారి కుటుంబానికి కీర్తిశేషులు.తుమ్మల నరసయ్యసేవా సమితి. మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్.ఆధ్వర్యంలో 5,000/ వేల రూపాయలు ఆర్థిక సాయం మరియు ఆరూరు యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్. వారి కుటుంబానికి10,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి. వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమ్రి కనకాచారి. వార్డు మెంబర్ ఆవుల బిక్షపతి.మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆవుల అంజయ్య. మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ. రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్ కుమార్. ఆవుల స్వామి. బత్తిని వెంకటేశం.సుంకి ఆనంద్. పాండాల యాదయ్య.వల్లపు నరసింహా. సంఘీ శంకరయ్య. తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



# దుష్ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు

**రామకృష్ణాపూర్,ఆగస్టు:** వర్షాల కారణంగా దెబ్బతిన్న రామకృష్ణాపూర్ జాతీయ రహదారి--363 సర్వీస్ రోడ్డు, కల్వర్టును పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో వక్రీకరించి దుష్ప్రచారం చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ మండిపడ్డారు.శనివారం దుబ్బపల్లి వద్ద కల్వర్టును పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమస్య తీవ్రతను కేంద్ర రవాణా శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించేందుకు స్పష్టమైన ఫొటోలు తీయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ఫొటోగ్రాఫర్‌కు సూచించారని తెలిపారు. అయితే ఆ వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఉద్దేశపూర్వకంగా కత్తిరించి రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.గతంలో కమిషన్ల కోసం రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేసిన బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు విమర్శించే నైతిక హక్కు లేదని ఆయన అన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి వివేక్ వెంకటస్వామి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు ఇటువంటి దుష్ప్రచారాలను నమ్మొద్దని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మొట్టే సుధాకర్, మాజీ జెడ్పీటీసీ యాకూబ్ ఆలీ పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజా అభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నాయకత్వానికి వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పల్లె రాజు, గుర్రం శ్రీనివాస్,దాముక శిరీష, భీమ మల్లేష్,కూతురు ప్రభాకర్,పోలం సత్యనారాయణ,కట్కూరి శ్రీనివాస్ రెడ్డి,గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ, బొద్దుల ప్రేమ్ సాగర్,కునారపు శివ,పైడాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాలలు సంఘటితంగా మారాలి

**మాజీమంత్రి సుద్దాల దేవయ్య సుద్దాల దేవయ్య**



**నర్సాపూర్ ఆగస్టు 01:** మాలలు సంఘటితంగా మారాలనీ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పిలుపు నిచ్చారు.మాలలకు రోస్టర్ పాయింట్ లను సవరించాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు నర్సాపూర్ లోని యాదవ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మాలల నియోజక వర్గ సదస్సుకు మాజీ మంత్రి సుద్దల దేవయ్య,జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు మాలలకు అన్యాయం చేస్తు మాలల ఉనికి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.మాల విద్యార్థుల భవిష్యత్ కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు.మాలల కోఆర్డినేషన్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు పి. శంకర్ మాట్లాడుతూ మాలల హక్కుల సాధన కు ఉద్యమించాలన్నారు. రోస్టర్ పాయింట్ ను 22 నుండి 12 కు సవరించే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. యంసిఎఫ్ రాష్ట్ర నాయకురాలు శంకుంత ల మాట్లాడుతూ రోస్టర్ పాయింట్ లకు వ్యతిరేకంగా పోరాడుతూనే వ్యాపార రంగము లో రాణించాలని కోరారు. యం సి ఎఫ్ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకంగా జరిగిందన్నారు. రుణాలు బ్యాంకింగ్ వ్యవస్థలను మాలలు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సదస్సులో ఎంసీఎఫ్ జిల్లా కన్వీనర్ జెల్ల సుధాకర్, మాల మహానాడురాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ యువత అధ్యక్షుడు దాడిగా నరేష్ జిల్లా ఉప అధ్యక్షులు తాళ్ల ఆనంద్, సామల అశోక్, నర్సాపూర్ కౌన్సిలర్ లలిత బిక్షపతి,మాల మానాడు నర్సాపూర్ మండల అధ్యక్షుడు గోవు యాదగిరి,మైసయ్య పెంటయ్య, యాదగిరి, సర్పంచులు శ్రీహరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఫేక్ న్యూస్‌పై అప్రమత్తంగా ఉండాలి.. కేటీఆర్

**సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని ఫ్యాక్ట్ చెక్ చేయాలని సూచన**

**ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అంశాలపై వ్యాఖ్యలు**

**ఫేక్ న్యూస్‌కు తామూ బాధితులమేనన్న కేటీఆర్**

హైదరాబాద్, ఆగస్టు 1: సోషల్ మీడియాలో ప్రచారమయ్యే సమాచారాన్ని ప్రజలు తప్పనిసరిగా ఫ్యాక్ట్ చెక్ చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రగతి భవన్, కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై తప్పుడు ప్రచారం జరిగిందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సినిమా నటుల ఫోన్లు ట్యాప్ చేశారన్న ప్రచారానికి ఎలాంటి ఆధారాలు లేవని విచారణలో తేలిందని చెప్పారు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత అధికార పక్షమే కాదు, ప్రతిపక్షాలు కూడా ఫేక్ న్యూస్‌కు బాధితులవుతున్నాయని కేటీఆర్ అన్నారు. నిజానిజాలు నిర్ధారించుకున్న తర్వాతే సమాచారాన్ని నమ్మాలని ప్రజలకు సూచించారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామంలో లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న లో-వోల్టేజ్,లోడ్ సమస్యల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు శనివారం స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు.గ్రామంలోని 15 కేవీ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 25 కేవీ సామర్థ్యానికి పెంచి ఏర్పాటు చేయడంతో విద్యుత్ సరఫరా మెరుగుపడి,లో-వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించింది.దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసి,ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకున్న ఏఎల్ఎం సందీప్‌ను గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐ గంగాధర్,లైన్‌మెన్ దేవి సింగ్, నరేష్,సత్యం రెడ్డి,హాసన్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఉక్కుపాదం

**సర్వే నెం. 993లో అక్రమ నిర్మాణాల కూల్చివేత**

అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 993లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను శనివారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తహశీల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తుతో ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని, ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలను నిరంతరం గుర్తిస్తూ, అవసరమైన చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 6 వేల జరిమానా ..!

**ఒక రోజు ట్రాఫిక్ విధులు నిర్వహించాలంటూ కోర్టు ఆదేశం**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రాణాలను కాపాడుకోండి**

**ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు**

**మహేశ్వరం** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన రాట్లావత్ మల్లేష్ పై మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసారు.అంతరంఇబ్రహీంపట్నంలోని న్యాయ స్థానం మేజిస్ట్రేట్ సుజాత ముందు అజరుపర్చగా అతనిని విచారించిన అనంతరం రాట్లావత్ మల్లేష్‌కు.6 వేల రూపాయలు జరిమానా విధించడంతో పాటు ఒక రోజు పాటు మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ విధులు నిర్వహించాలని ఆదేశించించారు.ఈ సందర్భంగా మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థుల హెల్త్‌కు విభా స్కూల్ 'భరోసా'..

**మెడికవర్, క్లోవ్ డెంటల్, మ్యాక్సీ విజన్‌లతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ సక్సెస్**

**మెడికవర్, క్లోవ్ డెంటల్, మ్యాక్సీ విజన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం**

**విద్యార్థులకు సాధారణ, దంత, కంటి పరీక్షలు..పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రుల ప్రశంసలు**



**మేడ్చల్ (కిష్టాపూర్) ఆగస్టు1:** "ఆరోగ్యమే మహాభాగ్యం.. విద్యార్థుల ఆరోగ్యమే వారి ఉజ్వల భవిష్యత్తుకు అసలైన పునాది" అనే గొప్ప లక్ష్యంతో మేడ్చల్ మండలం కిష్టాపూర్ గ్రామంలోని విభా స్కూల్ శనివారం ఆగస్టు 1న ఒక అద్భుతమైన కార్యక్రమానికి వేదికైంది. ప్రముఖ వైద్య సంస్థలైన మెడికవర్ హాస్పిటల్స్, క్లోవ్ డెంటల్, మరియు మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత ప్రత్యేక హెల్త్ చెకప్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది.

**ఒకే చోట మూడు రకాల ప్రత్యేక పరీక్షలు**

ఈ శిబిరంలో విద్యార్థుల కోసం అత్యాధునిక వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. సాధారణ పరీక్షలు: మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు పిల్లల జనరల్ హెల్త్ కండిషన్‌ను పరిశీలించారు. దంత సంరక్షణ: క్లోవ్ డెంటల్ నిపుణులు విద్యార్థులకు క్షుణ్ణంగా దంత పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు: మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్ ప్రతినిధులు డిజిటల్ స్క్రీనింగ్ ద్వారా కంటి పరీక్షలు చేసి, విలువైన సూచనలు ఇచ్చారు.

**ప్రిన్సిపాల్ గారి సందేశం**

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సంయుక్త నాగోజు మాట్లాడుతూ.. "పిల్లల్లో చిన్న వయసులోనే వచ్చే ఆరోగ్య సమస్యలను గుర్తించి, వారిలో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం" అని పేర్కొన్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమానికి సహకరించిన మెడికవర్, క్లోవ్ డెంటల్, మ్యాక్సీ విజన్ వైద్య బృందాలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**వెల్లువెత్తిన ప్రశంసలు**

పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, కార్పొరేట్ స్థాయి వైద్యులతో స్కూల్ లోనే పరీక్షలు చేయించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు, తల్లిదండ్రులు ముక్తకంఠంతో అభినందించారు.

# మరో ప్రాణాన్ని కాపాడిన మహబూబ్నగర్ సోను సూద్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మనోహర్

## 39వసారి రక్తదానం చేసి మానవత్వం చాటారు




మహబూబ్నగర్: మహబూబ్నగర్ సోను సూద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో ప్రాణాన్ని కాపాడే సేవా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కొడంగల్ మండలం దౌతాబాద్ గ్రామానికి చెందిన జంగం రాజయ్య గుండె సంబంధిత వ్యాధితో మహబూబ్నగర్ ఎస్ఎస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, బ్లడ్ ఇన్‌ఫెక్షన్ కారణంగా వైద్యులు అత్యవసరంగా ఇాదీం ప్లేట్లెట్స్ అవసరమని తెలిపారు. రోగి కుమారుడు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం వరకు అనేక బ్లడ్ బ్యాంకులు తిరిగినా ప్లేట్లెట్స్ దొరకలేదు. ఈ సమయంలో సోను సూద్ ఫౌండేషన్ గురించి తెలుసుకుని ఫౌండేషన్ సభ్యులను సంప్రదించారు. సమాచారం అందుకున్న ఫౌండేషన్ ట్రెజరర్ పేట విజయరెడ్డి వెంటనే స్పందించి, సోను సూద్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సోను సూద్ శివకి విషయం తెలియజేశారు. వారి ఆదేశాల మేరకు ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్ అత్యవసరంగా స్పందించి తన ఇాదీం ప్లేట్లెట్స్ దానం చేసి రోగికి కొత్త ఆశను అందించారు. ఇది మనోహర్ సమాజ సేవక్ 39వ రక్తదానం, అందులో 20వసారి రక్తదానం, 19వసారి ప్లేట్లెట్స్ డొనేషన్ కావడం విశేషం. ఈ సందర్భంగా ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సోను సూద్ శివ మాట్లాడుతూ, "ప్రతి ఒక్క యువకుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి. రక్తదానంపై సమాజంలో మరింత అవగాహన పెరిగితే ఎన్నో అమూల్యమైన ప్రాణాలు కాపాడవచ్చు" అని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్ మాట్లాడుతూ, "నేను ఇప్పటివరకు 39 సార్లు రక్తదానం చేశాను. నాకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. ప్రతి ఇంట్లో ఒక రక్తదాత ఉంటే రక్తం కోసం ఏ ప్రాణమూ ఇబ్బంది పడదు" అని తెలిపారు. ఈ కార్యక్రమం మహబూబ్నగర్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్లో జరిగింది. కార్యక్రమంలో సోను సూద్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సోను సూద్ శివ, ట్రెజరర్ పేట విజయ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. రక్తదానం అంటే ప్రాణదానం. ఒక యూనిట్ రక్తం, మూడు ప్రాణాలకు జీవం. మహబూబ్నగర్ సోను సూద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సమయంలో స్పందించి మరో ప్రాణాన్ని కాపాడడం మా అదృష్టంగా భావిస్తున్నాం. 39వసారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న వైస్ ప్రెసిడెంట్ మనోహర్ సమాజ సేవక్ కి అభినందనలు. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సోను సూద్ శివ సేవా స్ఫూర్తితో మరెందరో యువత రక్తదాతలుగా ముందుకు రావాలని కోరుకుంటున్నాం.

## బోనాల సందర్భంగా 80 దేవాలయాలకు రూ. 27 లక్షల గ్రాంట్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బోనాల పండుగను పురస్కరించుకుని, జిహెచ్ఎంసి పరిధిలోని అమ్మవారి దేవాలయాల అలంకరణ మరియు ఉత్సవాల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం, శివరాంపల్లిలోని రాందేవ్ బాబా ఆలయ ప్రాంగణంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు హర్కా వేణుగోపాల్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ నిధులతో ఆయా ఆలయాల కమిటీలు అమ్మవారి ఆలయాలను సుందరంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని కోరారు.



## గణితంలో పీహెచ్‌డీ సాధించిన డాక్టర్ డి. హారిత

**అభినందనలు వెల్లువ -- విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన ఘనత**

ముత్తంగిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హారిత గణితశాస్త్రంలో ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా సాధించి విశేష గుర్తింపు పొందారు."జనరలైజ్డ్ మెట్రిక్ స్పేసెస్‌లో ఫిక్స్‌డ్ పాయింట్ థియరీ మరియు దాని అనువర్తనాలు" అనే అంశంపై ఆమె పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధన గణిత విశ్లేషణ, ఫిక్స్‌డ్ పాయింట్ థియరీ రంగాల్లో విలువైన కృషిగా నిలవడంతో పాటు గణితశాస్త్రంలోని పలు విభాగాలు, అనుబంధ శాస్త్రాల్లోనూ ఉపయోగకరంగా ఉండనుంది. ఈ సందర్భంగా డాక్టర్ హారిత మాట్లాడుతూ, తన విద్యా ప్రయాణంలో అండగా నిలిచిన పరిశోధన మార్గదర్శకులు డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ కృష్ణకుమారి, ఉపాధ్యాయులు, సహచరులు, విద్యార్థులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక

# సంగారెడ్డిలో హైటెన్షన్..

## వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌పై గ్రామస్తుల దాడి.. యువకుడి మృతితో ఉద్రిక్తత

### అనుమానాస్పద మృతిపై ఆగ్రహం.. పోలీస్ స్టేషన్‌పై గ్రామస్తుల దాడి

### - ఘటనపై దర్యాప్తు ముమ్మరం.. దాడిలో పాల్గొన్న వారిపై కేసుల నమోదు అవకాశం








సంగారెడ్డి, ఆగస్టు 1: సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన దరఖాస్తుపల్లి గ్రామస్తులు వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి దాడికి పాల్పడ్డారు. స్టేషన్‌లోకి చొరబడి ఫర్నిచర్, కంప్యూటర్లు, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు.

పోలీసుల వివరాల ప్రకారం, దరఖాస్తుపల్లి గ్రామానికి చెందిన 22 ఏళ్ల బీరప్ప వట్‌పల్లి పరిధిలోని ఓ దాబా వెనుక చెట్టుకు ఉరివేసుకున్న స్థితిలో మృతిచెందినట్లు గుర్తించారు. అయితే కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండానే మృతదేహాన్ని చెట్టుపై నుంచి దించడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీసులు, దాబా యజమానులు కుమ్మక్కై ఆధారాలను చెరిపివేసే ప్రయత్నం చేశారంటూ మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో వారు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆందోళన చేపట్టగా, పరిస్థితి ఉద్రిక్తంగా మారి స్టేషన్‌పై దాడికి దారితీసింది.

సమాచారం అందుకున్న సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతుడికి బెట్టింగ్ అలవాటు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌పై దాడిలో పాల్గొన్న వారి వివరాలను సేకరిస్తున్నామని, ఘటనపై కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది.



# జనగామ జిల్లాకు విచ్చేసిన హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా

### పోలీసు గౌరవ వందనం స్వీకరణ.. జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్, సీపీ మర్యాదపూర్వకంగా ఆహ్వానం



**జనగామ, ఆగస్టు :** తెలంగాణ హైకోర్టు అడ్మినిస్ట్రేషన్, జనగామ జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా శనివారం జనగామ జిల్లాకు అధికారిక పర్యటన నిమిత్తం విచ్చేశారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆమెకు పోలీసు అధికారులు గౌరవ వందనం నిర్వహించగా, జస్టిస్ సూరేపల్లి నందా ఆ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా యంత్రాంగం తరపున పోలీసు కమిషనర్ (సీపీ) శ్వేత, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ జస్టిస్ సూరేపల్లి నందాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా న్యాయ వ్యవస్థ, పరిపాలనకు సంబంధించిన పలు అంశాలపై అధికారులు ఆమెతో సమావేశమై చర్చించినట్లు తెలిసింది. జిల్లాలో న్యాయ సేవల అమలు, కోర్టుల నిర్వహణ, ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు చేపడుతున్న చర్యలు, జిల్లా న్యాయ వ్యవస్థ పనితీరుకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత పెంపొందించేలా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిసింది. జిల్లాలో న్యాయ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు పరిపాలన, పోలీసు, న్యాయ శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఈ సందర్భంగా అధికారులు అభిప్రాయపడ్డారు. జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించడంలో అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ శాఖ అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కోర్టు అధికారులు, పరిపాలన శాఖకు చెందిన అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జస్టిస్ సూరేపల్లి నందా జిల్లా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకోగా, జిల్లా యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికింది.

# మాలలకు జరుగుతున్న అన్యాయాలపై ఐక్యంగా ఉద్యమించాలి: మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

### మాలల హక్కుల సాధనకు సంఘటిత పోరాటమే మార్గం: మెదక్ జిల్లా ఆల్ ఇండియామాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ






**నర్సాపూర్, ఆగస్టు 1:** మాల సమాజానికి జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొని హక్కులను సాధించాలంటే ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సంఘటితమై ఉద్యమించాలని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పిలుపునిచ్చారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని యాదవ ఫంక్షన్ హాల్‌లో మెదక్ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సాపూర్ నియోజకవర్గ మాలల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు, మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా మాల సమాజానికి రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో మాలలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు సమష్టి పోరాటం అవసరమన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత మాలల సమస్యలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. మాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాలలకు అమలవుతున్న రోస్టర్ విధానంలో లోపాలు ఉన్నాయని, వాటి వల్ల అర్హులైన అభ్యర్థులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. రోస్టర్ విధానాన్ని వెంటనే సవరించి మాలలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలంటే ప్రతి గ్రామంలో చైతన్యం పెంచి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు, మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ మాట్లాడుతూ, మాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మాలల హక్కులు, రిజర్వేషన్లు, ఉపాధి అవకాశాల పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాలని కోరారు. సమాజ ఐక్యతతోనే లక్ష్యాలను సాధించగలమని అన్నారు. మాలల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకులు పి. శంకర్ మాట్లాడుతూ, ప్రస్తుతం అమలవుతున్న రోస్టర్ పాయింట్లను 22 నుంచి 12కు సవరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ నెరవేరే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం మాలల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎంసీఎఫ్ రాష్ట్ర నాయకురాలు శకుంతల మాట్లాడుతూ, మాల యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపార, పారిశ్రామిక రంగాల్లోనూ ముందుకు వచ్చి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు. ఎంసీఎఫ్ రాష్ట్ర నాయకుడు తిరుపతయ్య మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా అమలవుతోందని ఆరోపించారు. మాలలకు జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్యాంకులు అందిస్తున్న రుణాలు, ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఎఫ్ జిల్లా కన్వీనర్ జెల్ల సుధాకర్, మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ, యువత అధ్యక్షుడు దాడిగా నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల ఆనంద్, సామల అశోక్, నర్సాపూర్ కౌన్సిలర్ లలిత బిక్షపతి, మాల మహానాడు నర్సాపూర్ మండల అధ్యక్షుడు గోవు యాదగిరి, మైసయ్య, పెంటయ్య, యాదగిరి, సర్పంచులు శ్రీహరి, కుమార్‌తో పాటు మెదక్ జిల్లా వివిధ మండలాల నుంచి వచ్చిన మాల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీ సత్యదేవుని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి



**శంకవరం వజ్రభారతి ప్రతినిధి. వీరబాబు ఆగస్టు :- 1** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయానికి విచ్చేసిన వైయస్సార్ పార్టీ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి ని ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి న ప్రత్తిపాడు వైయస్సార్ నాయకులు మరియు నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు మరియు ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు శ్రీ స్వామి వారి దర్శింనం అనంతరం వేద పండితులు వేదాశీసులు అందజేయగా ఆలయ అధికారులు శ్రీ స్వామివారి శేష వస్త్రమును శ్రీ స్వామివారి ప్రసాదమును శ్రీ స్వామి వారి చిత్రపటమును అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగులూరి లక్ష్మీ శివకుమారి వాసిరెడ్డి జమీల్ ప్రత్తిపాడు జడ్పిటిసి బెహరా రాజేశ్వరి వైయస్సార్సీపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ అప్‌డేట్ క్యాంప్

**తాళ్లపూడి, ఆగస్టు 1:** మండల కేంద్రమైన తాళ్లపూడి పోస్టాఫీస్ ఆధ్వర్యంలో శాశ్వత ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పోస్ట్ మాస్టర్ శివ న్నారాయణ మూర్తి తెలిపారు. స్థానిక మాంటిస్సోరి హైస్కూల్‌లో శనివారం ఆధార్ అప్‌డేట్ ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ లో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ఆధార్ వివరాల అప్‌డేట్ సేవలను వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఆధార్ ఆపరేటర్ ప్రేమ్ మాట్లాడుతూ, తాళ్లపూడి పోస్టాఫీస్‌లో శాశ్వత ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధార్ వివరాల సవరణ, మొబైల్ నంబర్, చిరునామా, బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోస్టుమాస్టర్ శివన్నారాయణ మూర్తి మాట్లాడుతూ, ఆధార్ సేవలతో పాటు పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ ప్రజా సేవలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. మండలంలోని ఇతర ప్రాంతాల్లో కూడా రానున్న రోజుల్లో ఇటువంటి ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు



# అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ సేల్ 2026: డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్ వివరాలు ఇవే



ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారికి కోసం అమెజాన్ ఆగస్టు 7వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుంచి గ్రేట్ ఫ్రీడమ్ సేల్ 2026 ప్రారంభించనుంది. ఈ సేల్‌లో స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ ఉత్పత్తులు, హోమ్ అప్లయెన్సెస్, కిచెన్ వస్తువులు, గ్రాసరీ వంటి ఎన్నో విభాగాల్లో ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉండనున్నాయి. సారి సేల్‌లో కస్టమర్ల కోసం టాప్ 100 డీల్స్, బ్లాక్‌బస్టర్ డీల్స్, ట్రెండింగ్ డీల్స్, 8 పీఎం డీల్స్ వంటి ప్రత్యేక ఆఫర్లను అమెజాన్ తీసుకొస్తోంది. దీంతో పాటు.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్, ఈఎంఐ లావాదేవీలపై 10 శాతం తక్షణ డిస్కౌంట్ అందిస్తుంది. అంతే కాకుండా.. ఎంపిక చేసిన క్రెడిట్, డెబిట్ కార్డులపై నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయంతో పాటు రూ.2,000 వరకు క్యాష్‌బ్యాక్ రివార్డ్స్ పొందే సదుపాయం కూడా ఉంది. డిస్కౌంట్లతో పాటు కస్టమర్లకు మరిన్ని ప్రయోజనాలు అందించేందుకు అమెజాన్ పలు ఆఫర్లను ప్రకటించింది. ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, బ్యాంక్ డిస్కౌంట్లు, అమెజాన్ పే రివార్డ్స్ ద్వారా కొనుగోళ్లను మరింత చౌకగా మార్చుకునే అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న పిన్‌కోడ్లలో వేగవంతమైన డెలివరీ సదుపాయం కల్పించనున్నట్లు అమెజాన్ తెలిపింది. ఈసారి అమెజాన్ సేల్‌లో ఏఐ ఫీచర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. కస్టమర్లకు సరైన ఉత్పత్తిని కనుగొనడంలో సహాయపడేందుకు రూఫస్ ఏఐ షాపింగ్ అసిస్టెంట్ అందుబాటులో ఉంటుంది. కస్టమర్లు తమకు కావాల్సిన వస్తువు గురించి సాధారణ భాషలో అడిగితే, దానికి సరిపోయే ఉత్పత్తులను రూఫస్ సూచిస్తుంది. లెన్స్ ఏఐ ద్వారా ఫొటో తీసి లేదా అప్‌లోడ్ చేసి నచ్చిన వస్తువులను సులభంగా వెతకవచ్చు. ఒక ఉత్పత్తి ధర ఎప్పుడు తగ్గిందో తెలుసుకునేందుకు 30 నుంచి 90 రోజుల ప్రైస్ హిస్టరీ ట్రాకర్ సదుపాయం కూడా ఉంటుంది. ధర మనకు అనుకూలంగా మారినప్పుడు కొనుగోలు చేయడానికి అలర్ట్స్ పంపుతుంది. ఒక వస్తువు కొనుగోలు చేసే ముందు రివ్యూలు చదవడం చాలా మందికి ఇబ్బందిగా ఉంటుంది. దీనిని సులభతరం చేసేందుకు ఏఐ రివ్యూ హైలైట్స్ ఫీచర్ ద్వారా ముఖ్యమైన అంశాలను సంక్షిప్తంగా చూపిస్తుంది. దీంతో కస్టమర్లు సరైన నిర్ణయం తీసుకోవడం మరింత సులభం అవుతుంది. అమెజాన్ పే ఉపయోగించే వారికి కూడా ప్రత్యేక ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయి. అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఉన్న ప్రైమ్ సభ్యులు 5 శాతం, ఇతర సభ్యులు 3 శాతం వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. అర్హత ఉన్న వినియోగదారులు అమెజాన్ పే లేటర్ ద్వారా రూ.60,000 వరకు క్రెడిట్ సదుపాయం పొందే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా మొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, అప్లయెన్సెస్ వంటి ఉత్పత్తులను సులభమైన ఈఎంఐ పద్ధతిలో కొనుగోలు చేయవచ్చు. రూ.1,500 కంటే ఎక్కువ విలువైన కొనుగోళ్లను మూడు నెలల పాటు వడ్డీ లేకుండా విడతలుగా చెల్లించే సదుపాయం కూడా ఉంది.

## కొత్తవారికి అప్పు పుట్టట్లేదు..

**పాత ఖాతాదారులకే రుణాలిచ్చేందుకు బ్యాంకులు ఆసక్తి: టీయూ సిబిల్**

ముంబై, జూలై 30: కొత్తగా రుణాలు తీసుకోవాలనుకొనేవారిపట్ల గతంతో పోల్చితే బ్యాంకులు ఇప్పుడు అంతగా ఆసక్తి చూపట్లేదని, పాత కస్టమర్ల వైపే మొగ్గు చూపుతున్నాయని ప్రముఖ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీ ట్రాన్స్‌యూనియన్ (టీయూ) సిబిల్ చెప్తున్నది. సిబిల్ తాజా డాటా ప్రకారం గత ఆర్థిక సంవత్సరం (2025-26) కొత్త రుణగ్రహీతలు అన్ని రుణాల్లో కలిపి 13 శాతంగానే ఉన్నారు. అయితే పదేండ్ల క్రితం (2016-17) ఇది 32 శాతంగా ఉన్నట్టు గురువారం సిబిల్ వెల్లడించింది. చిరు వ్యాపారులకు రుణాల విషయంలోనూ కొత్త రుణగ్రహీతల వాటా 60 శాతం నుంచి 39 శాతానికి పడిపోయినట్టు చెప్పింది. నిజానికి దేశంలో రుణ అర్హత కలిగినవారు 2017 మార్చిలో 79 కోట్లుగా ఉంటే.. 2026 మార్చిలో 89 కోట్లకు పెరిగారని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఆ స్థాయిలో నూతన రుణగ్రహీతలు పెరుగలేదని చెప్పడం గమనార్హం. ప్రైవేట్ రంగ బ్యాంకులు కొత్తగా అప్పులు తీసుకోవాలనుకొనేవారికి పెద్దగా అవకాశం ఇవ్వడం లేదని ఈ సందర్భంగా టీయూ సిబిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఎండీ భవేశ్ జైన్ అన్నారు. ఎక్కువమంది ప్రభుత్వ రంగ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల్లోనే రుణాలు పొందుతున్నారని చెప్పారు. అయితే ఎగవేత భయాలు లేదా క్రెడిట్ పాలసీలు కొత్తవారి రుణాల మంజూరులో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్న జైన్.. పాత రుణగ్రహీతలతో పోల్చితే కొత్తవారి నుంచి రుణాల వసూళ్లు ఇబ్బందికరంగా మారడమూ ఈ పరిస్థితికి కారణమేనన్నారు. కరోనాకు ముందు ద్విచక్ర వాహనాల కొనుగోలు కోసం ఎక్కువమంది రుణాలపై ఆధారపడేవారని, ఇప్పుడు ఆ స్థానంలో మొబైల్ ఫోన్ వచ్చిందని జైన్ తెలిపారు. అలాగే మొబైల్ ఫోన్ల కొనుగోలు కోసం తీసుకుంటున్న సగటు రుణం విలువ రూ.35,000పైనేనని, ఎక్కువగా ఎన్‌బీఎఫ్‌సీల్లో పొందుతున్నారని చెప్పారు.




# 5జీ, బ్రాడ్‌బ్యాండ్ సేవలు.. జియో టాప్!

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో రిలయన్స్ జియో తన మార్కెట్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంది. జూన్ 2026కు సంబంధించిన భారత టెలికాం నియంత్రణ సంస్థ (ఌ=ూ×) విడుదల చేసిన తాజా సబ్‌స్క్రైబర్ గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. తాజా గణాంకాల ప్రకారం.. వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఖీజొూ), అలాగే యాక్టివ్ వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల పెరుగుదలలో జియో అగ్రస్థానాన్ని కొనసాగిస్తోంది. తదుపరి తరం డిజిటల్ కనెక్టివిటీ సేవలపై వినియోగదారుల విశ్వాసం, ఆదరణ నిరంతరం పెరుగుతోందనడానికి ఇవి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

జూన్ నెలాఖరు నాటికి జియో మొత్తం వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 3.26 కోట్లకు చేరుకుంది. దీంతో కంపెనీ 36.9 శాతం మార్కెట్ వాటాను నమోదు చేసింది. ఒక్క జూన్ నెలలోనే 1,78,546 నికర వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లు జియో నెట్‌వర్క్‌లో చేరారు. వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్ సేవల్లోనూ జియో తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. 42.7 శాతం మార్కెట్ వాటాతో రాష్ట్రంలో అతిపెద్ద వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్ సేవల సంస్థగా కొనసాగుతోంది. జూన్ నెలలో 28,267 కొత్త కనెక్షన్లు జోడించడంతో మొత్తం వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 21 లక్షలకు చేరుకుంది. వేగంగా విస్తరిస్తున్న హోమ్ బ్రాడ్‌బ్యాండ్ విభాగంలో జియో తన ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఖీజొూ) సేవల్లోనూ జియో తన అగ్రస్థానాన్ని కొనసాగిస్తోంది. ఌ=ూ× గణాంకాల ప్రకారం, ప్రాంతంలోని 5జీ ఖీజొూ మార్కెట్‌లో జియో 70.5 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. మొత్తం దాదాపు 11 లక్షల మంది ఖీజొూ వినియోగదారుల్లో 7,75,442 మంది జియో సేవలను వినియోగిస్తున్నారు. జూన్ నెలలోనే మరో 8,629 మంది కొత్త ఖీజొూ సబ్‌స్క్రైబర్లు జియోతో అనుసంధానమయ్యారు. అలాగే 5జీ అన్‌లైసెన్స్‌డ్ బ్యాండ్ రేడియో (ఖదీ=) విభాగంలో సబ్‌స్క్రైబర్లను నమోదు చేస్తున్న ఏకైక టెలికాం ఆపరేటర్గా జియో కొనసాగుతోంది. జూన్ చివరి నాటికి ఈ విభాగంలో జియో సబ్‌స్క్రైబర్ల సంఖ్య 4,18,347కు చేరుకోగా, ఒక్క నెలలోనే 19,799 మంది కొత్త వినియోగదారులు చేరారు. అభివృద్ధి చెందుతున్న ఫిక్స్‌డ్ వైర్‌లెస్ టెక్నాలజీల్లో జియో సాధించిన ముందంజకు ఇది నిదర్శనం. జూన్ 2026 ఌ=ూ× గణాంకాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో జియో బలమైన పోటీ సామర్థ్యాన్ని మరోసారి రుజువు చేశాయి. వైర్‌లెస్ సేవల్లో నిరంతర వృద్ధిని నమోదు చేస్తూనే, వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్ విస్తరణ, 5జీ ఆధారిత హోమ్ బ్రాడ్‌బ్యాండ్‌కు పెరుగుతున్న ఆదరణ, యాక్టివ్ వైర్‌లెస్ వినియోగదారులలో అత్యధిక వృద్ధి ద్వారా అధిక విలువ కలిగిన బ్రాడ్‌బ్యాండ్ విభాగాల్లో జియో తన ఆధిపత్యాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటోంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడమే కాకుండా, మొబైల్ మరియు ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ సేవల్లో వినియోగదారులకు అత్యుత్తమ అనుభవాన్ని అందించాలన్న జియో సంకల్పాన్ని తాజా ఫలితాలు మరోసారి స్పష్టం చేస్తున్నాయి.






## సంపద సృష్టిలో రోష్ని టాప్

**హురున్ మహిళా సారథుల జాబితాలో...**

న్యూఢిల్లీ, జూలై 30: సంపద సృష్టిలో మహిళా పారిశ్రామికవేత్తలు రాణిస్తున్నారు. దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన హెచ్‌సీఎల్ టెక్నాలజీ చైర్‌పర్సన్ రోష్ని నాడర్ మల్హోత్రా హురున్ ఇండియా మహిళా సారథుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. మరోవైపు, రూ.5.06 లక్షల కోట్ల విలువైన కంపెనీకి నేతృత్వం వహిస్తున్న హిందుస్థాన్ యూనిలీవర్ సీఈవో, ఎండీ ప్రియా యాన్ ప్రొఫెషనల్ సీఈవోల విభాగంలో అగ్రస్థానంలో ఉన్నారు. 2026 సంవత్సరానికిగాను హురున్ ఇండియా మహిళా సారథుల జాబితా విడుదల చేయగా, దీంట్లో 117 మంది చోటు దక్కించుకున్నారు. అంతక్రితం ఏడాది 97 మంది ఉండగా, ఈసారి 21 శాతం పెరిగారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న వారిలో 12 మంది వృశ్చిక రాశి వారు ఉండటం విశేషం. 2025లో తొమ్మిది విభాగాల్లో మహిళా నాయకత్వంలోని విస్తృత కోణాలను ప్రతిబింబించేలా ఈ జాబితాను రూపొందించగా..ఈసారికిగాను ఈ పరిధిని పన్నెండు విభాగాలకు విస్తరించినట్టు పేర్కొంది. ఈ జాబితాలో చోటు దక్కించుకున్న 117 మంది మహిళా సారథుల మొత్తం విలువ రూ.39 లక్షల కోట్లుగా ఉన్నది. ఇది ఫిన్‌లాండ్ జీడీపీ కంటే అధికంగా ఉండటం విశేషం. ఈ జాబితాలో చోటు దక్కించుకున్నవారిలో సరాసరి వయస్సు 48. అలాగే 19 ఏండ్ల నుంచి 86 ఏండ్లలోపు వారు ఉన్నారు. ఈ జాబితాలో బయోకాన్ ఫౌండర్ కిరణ్ మజుందార్‌షా, నైకా ఫౌండర్ ఫాల్గుని నాయర్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా హురున్ ఇండియా ఫౌండర్, చీఫ్ రిసెర్చర్ అనస్ రహమాన్ జునైద్ మాట్లాడుతూ...దేశీయ ఆర్థిక వ్యవస్థ, సమాజం వైవిధ్యభరితంగా మారుతున్న తరుణంలో గుర్తింపుకోసం వేచి చూస్తూ, తదుపరి తరం మహిళా నాయకులు ఇప్పటికే కృషి చేస్తున్న తక్కువ ప్రాచుర్యం పొందిన రంగాలు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, అంతగా వెలు



## ఈ చిన్న ట్రిక్స్ సహాయంతో డీప్ ఫేక్స్‌ను ఈజీగా గుర్తించవచ్చు

సమాచార ప్రవంతిగా, కాలక్షేపానికి వేదికగా, సృజనాత్మకతకు భూమికగా వెలుగొందుతున్న సామాజిక మాధ్యమాల్లో పొంచి ఉన్న ప్రమాదాలెన్నో! హ్యాకింగ్, ట్రోలింగ్, ఇన్‌ఫ్లూయెన్స్ ఇలా రకరకాల జాడ్యాలు సోషల్ మీడియాను పట్టిపీడిస్తున్నాయి. డీప్‌ఫేక్స్ కూడా ఈ కోవకే చెందుతుంది. కృత్రిమ మేధను ఉపయోగించి నమ్మేలా చేస్తారు. అందినంత దోచుకొని నట్టేట ముంచుతారు. కొన్నిసార్లు మన అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆన్‌లైన్‌లో అభాసుపాలు చేసే ప్రమాదమూ ఉంది. డీప్‌ఫేక్స్ ఎలా టార్గెట్ చేస్తాయి? వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకుందాం.. ఆఫీస్ పనిలో బిజీగా ఉన్నాడు తనీశ్. అమెరికాలో ఉన్న బాస్ ఏదో అర్జెంట్ అసైన్‌మెంట్ ఇచ్చాడు. గంటలోగా అది పూర్తి చేయాలి. ట్రబుల్‌షూట్ చేస్తున్నాడు. ఇంతలో బాస్ నుంచి మెయిల్! కంగారుగానే ఓపెన్ చేశాడు. 'మై కార్డ్స్ బ్లాక్డ్.. నీడ్ 2 లాక్స్ మనీ ఎమెర్జెన్సీ. ట్రాన్స్‌ఫర్ టు దిస్ నంబర్' అని సందేశం. చూస్తే బాస్ మెయిల్ ఐడీతోనే వచ్చింది. పైగా కంపెనీ అఫీషియల్ డొమైనే ఉంది! అమెరికాలో బాస్ ఎంత అవసరంలో ఉన్నాడో అని.. మెయిల్‌లో సూచించిన నంబర్‌కు డబ్బులు పంపాడు తనీశ్. కాసేపటికి బాస్ ఇచ్చిన టాస్క్ కూడా పూర్తిచేశాడు. 'గుడ్ జాబ్' అని బాస్ నుంచి సందేశం. పొంగిపోయాడు తనీశ్. వారం గడిచింది. అమెరికా నుంచి బాస్ వచ్చాడు. టూర్ సక్సెస్ అయిందని ఆఫీస్ స్టాఫ్‌కు పార్టీ ఇచ్చాడు. తనీశ్ పనితనాన్ని మెచ్చుకున్నాడు. మంచి అప్రైజల్ కూడా ఇచ్చాడు. 'అన్నీ బాగానే ఉన్నాయి కానీ, ఆ రెండు లక్షల ముచ్చట ఎత్తడేంటి?' అని లోలోపల సతమతమవుతున్నాడు తనీశ్. ఒక వారం గడిచాక.. పర్సనల్‌గా వెళ్లి 'సర్, యూఎస్ టూర్‌లో ఇబ్బందిపడ్డట్టున్నరు. మీరు అడిగిన సమయానికి నా దగ్గర డబ్బు ఉండటం, మీకు పంపడం సంతోషంగా ఉంది' అన్నాడు. బాస్ ముఖం వివర్ణమైంది. 'ఏ డబ్బులు' అన్నాడు బాస్. తనీశ్ షాక్ అయ్యాడు. అంతలోనే తేరుకొని 'అదేసార్, మీరు మెయిల్ పంపారు కదా! క్రెడిట్ కార్డ్స్ నాట్ వర్కింగ్.. రెండు లక్షలు పంపమ'ని మెయిల్ చేశారుగా. బాస్ ముఖం ఎర్రబడింది. 'నేను మెయిల్ చేయడమేంటి..? ఏం మాట్లాడుతున్నవ్' అని నిలదీసినంత పనిచేశాడు. మెయిల్ చూపించాడు తనీష్. అది పంపింది తను కాదని బాస్ తేల్చిచెప్పాడు. పోలీసులు ఆరాతీస్తే అది డీప్‌ఫేక్స్ మాయ అని తేలింది. లబోదిబోమనడం తనీశ్ వంతైంది.

### బుట్టలో పడొద్దు

ఒక్క తనీశ్ మాత్రమే కాదు.. ఇలాంటి డీప్‌ఫేక్స్ బాధితులు వేలల్లో ఉంటున్నారు. సోషల్ ఇంజినీరింగ్ నేరాల్లో దీని హవా నడుస్తున్నది. వాట్సాప్‌లో, ఫేస్ బుక్‌లో, ఇన్‌స్టాలో ఈ బెడద ఇటీవల పెరిగింది. ఫేస్‌బుక్ హ్యాక్ చేయడం, సదరు అకౌంట్‌లో ఉన్న ఫ్రెండ్స్‌కు డబ్బులు కావాలని సందేశాలు పంపి బురిడీ కొట్టిస్తున్నారు సైబర్ నేరగాళ్లు. సీఈవో పేరుతో కంపెనీ ఉద్యోగులకు, ప్రభుత్వ ఉన్నతాధికారుల పేరుతో రాజకీయ నాయకులు, కిందిస్థాయి ఉద్యోగుల దగ్గర దోచుకుంటున్నారు. అనుమానం రాకుండా అచ్చుగుద్దినట్టు వాళ్ల గళంతోనే వాయిస్ మెసేజ్‌లు కూడా పంపుతుండటం గమనార్హం. ఫేస్ మార్ఫింగ్‌తో అచ్చు వాళ్లలాగే కనిపిస్తూ కనికట్టు చేస్తున్నారు. పెద్దవారిగా పరిచయం చేసుకొని వ్యక్తిగత సమాచారాన్ని లూటీ చేసి, తర్వాత బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తనకు కావాల్సినవాళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, ఆర్థికంగా చేయూత ఇవ్వాలంటూ కోరుతున్నారు. సంఘంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల రూపంతో ఫేక్ వీడియో గానీ, ఆడియో గానీ రూపొందించి స్వార్థ ప్రయోజనాలకు వాడుతున్నారు. ఇవి నిజమని గుడ్డిగా నమ్మితే.. ఆర్థికంగా నష్టపోవాల్సి రావచ్చు. ఒక్కోసారి మానసికంగా కుంగిపోయే ప్రమాదమూ ఉంది.

## మలబద్ధకం సమస్యతో సతమతమవుతున్నారా.. అయితే ఈ పండు మీకు చక్కటి పరిష్కారం..!



జీవితాంతం అనారోగ్య సమస్యలు లేకుండా ఎవ్వరూ ఉండరు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఏదో ఒక సమయంలో అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. అయితే, అన్ని అనారోగ్య సమస్యలకు ఔషధాలు అక్కర్లేదు. కొన్ని సమస్యలకు చిన్నచిన్న చిట్కాలే చక్కటి పరిష్కారం చూపిస్తాయి. సమస్యను బట్టి వంటింటి పదార్థాలు, పండ్లు, కూరగాయలు పరిష్కారానికి తోడ్పడుతాయి. ఔషధం అక్కర్లేని అనారోగ్య సమస్యల్లో మలబద్ధకం కూడా ఒకటి. ఈ సమస్యకు అరటిపండు మంచి ఔషధంగా పనిచేస్తుంది. అరటిపండులో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండు సులభంగా జీర్ణం కూడా అవుతుంది. అందుకే డాక్టర్లు రోజూ ఒక అరటిపండు తినాలని సూచిస్తుంటారు. ఈ పండుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఇవీ ప్రయోజనాలు..

అరటిపండులో పొటాషియం ఎక్కువ మోతాదులో ఉంటుంది. కాబట్టి ఎముకలు, దంతాలకు చాలా మంచిది. శరీర కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో ఉండే పోషకాలు ఆస్తమా, అధిక రక్తపోటు, క్యాన్సర్ నివారణలో కూడా తోడ్పడుతాయి. కిడ్నీల ఆరోగ్యానికి కూడా అరటిపండు దివ్యౌషధంగా పనిచేస్తుంది. వారానికి రెండు లేదా మూడు అరటిపండ్లు తినడంవల్ల కిడ్నీ సంబంధిత జబ్బుల బారినపడే ముప్పు నుంచి తప్పించుకోవచ్చు. అరటిపండులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది. అందుకే మలబద్ధకానికి ఇది మంచి మందు. ఈ పండులో కొవ్వులు తక్కువ మోతాదులో ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి మంచిది. ఇందులో ఉండే పిండిపదార్థం కడుపు నిండిన భావన కలిగించి, ఆకలిని తగ్గిస్తుంది. అంతేగాక అరటి పండు పేగులను ఉత్తేజపరుస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అరటి పండులో ఉండే 'బాన్‌లెక్' అనే రసాయనానికి ఎయిడ్స్ వైరస్‌పై పోరాడే శక్తి ఉందని ఓ రిసెర్చ్‌లో తేలింది. ప్రస్తుతం ఈ వైరస్ నిరోధానికి వాడుతున్న 'టీ20, మారావిరాక్' మందులతో సమానంగా ఈ రసాయనం పనిచేస్తుంది. లెక్టిన్ రసాయనం వైరస్‌ను శరీరంలో ప్రవేశించకుండా అడ్డుకుని ఇన్‌ఫెక్షన్‌ను నిరోధిస్తుంది. అదేవిధంగా అరటి పండులో ఉండే ట్రిప్టోపాన్ అనే అమైనో యాసిడ్ శరీరంలో ప్రవేశించగానే సెరటోనిన్‌గా మారుతుంది. తద్వారా ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ప్రశాంతతను కలుగజేస్తుంది. రాత్రిపూట పాలతో కలిపి అరటిపండు తీసుకుంటే నిద్ర బాగా పడుతుంది.

## నిమ్మకాయతో ఆరోగ్యానికి ఆరోగ్యం, అందానికి అందం.. ఎలాగో తెలుసా..?

నిమ్మకాయ.. ఇది సిట్రస్ జాతికి చెందిన ఒక రకం కాయ..! ఈ నిమ్మకాయ ఆరోగ్యానికి ఔషధంగా, అందాన్ని ఇనుమడింపజేసే ఆయుధంగా పనిచేస్తుంది. అంతేగాక నిమ్మకాయతో ఇంకా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఎండా కాలంలో ఒంట్లో వేడిని తగ్గించడానికి, అలసిపోయిన దేహానికి తక్షణమే హుషారు తెప్పించడానికి నిమ్మ తోడ్పడుతుంది. రుచికరమైన పులిహోర చేసుకోవడానికి, కమ్మటి తొక్కు పెట్టుకోవడానికి కూడా నిమ్మకాయలు ఉపయోగపడుతాయి. ఇలా చెప్పుకుంటూపోతే నిమ్మతో లెక్కలేనన్ని ప్రయోజనాలున్నాయి. మరి అవేంటో చూద్దామా..!



### నిమ్మకాయతో లాభాలు..

నిమ్మకాయలు సీజనల్ రోగాలు ధరిచేరకుండా శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తరచూ నిమ్మరసం (Lemon juice) తాగడం ద్వారా ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవచ్చు. నిమ్మరసం యాంటీసెప్టిక్‌గా పనిచేస్తుంది. నిమ్మలో కావాల్సినంత సి విటమిన్ లభిస్తుంది. తరచూ నిమ్మరసం తీసుకునే వారిలో వయసు పెరుగుతున్నా చర్మం అంత త్వరగా ముడుతలు పడదు. దీంతో వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిచేరవు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కొంచెం గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకుని తాగితే మానసిక ఒత్తిడి తగ్గి, నూతన ఉత్సాహం వస్తుంది. పంటినొప్పిని తగ్గించడంలో కూడా నిమ్మరసం తోడ్పడుతుంది. నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ పంటిలోని కణజాలాన్ని మొద్దుబారేలా చేస్తుంది. అదేవిధంగా చిగుళ్లలోంచి రక్తం వచ్చేవారు తరచూ నిమ్మరసం తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. కాలేయంలో పేరుకున్న విష పదార్థాలను తొలగించి, శుద్ధి చేయడంలో కూడా నిమ్మరసం మంచి ఉపకారిగా పనిచేస్తుంది. వేసవిలో నిమ్మరసం తాగితే అలసట నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. స్థూలకాయం ఉన్నవారు ప్రతిరోజు ఉదయం గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకుని తాగితే ప్రయోజనం ఉంటుంది. అంతేగాక నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ కిడ్నీల్లో ఏర్పడే రాళ్లను కరిగించడంలో తోడ్పడుతుంది.

## వైట్ షుగర్ కంటే బ్రౌన్ షుగర్ బెటర్.. ఎందుకో తెలుసా..?

బీపీ, షుగర్, థైరాయిడ్, గ్యాస్ ట్రబుల్, ఆస్తమా లాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలన్నా, ఇప్పటికే అలాంటి అనారోగ్యాలు ఉన్నవాళ్లు వాటిని అదుపులో పెట్టుకోవాలన్నా బ్రౌన్ కలర్ రైస్, బ్రౌన్ కలర్ బ్రెడ్ లాంటివి ఎక్కువగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తాజాగా బ్రౌన్ కలర్ షుగర్ (%దీతీశీఔఅ జశీశ్రీశీబతీ ాబస్త్రుఖతీ%)ను కూడా వైద్య నిపుణులు రిఫర్ చేస్తున్నారు. బ్రౌన్ రంగు చక్కెరతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. మరి బ్రౌన్ కలర్ షుగర్‌లో ఉన్న గొప్పతనం ఏమిటో..? బ్రౌన్ షుగర్‌ను వినియోగించడంవల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..!



### బ్రౌన్ షుగర్‌ను ఎలా సేకరిస్తారు..?

వైట్ షుగర్ కంటే బ్రౌన్ రంగు షుగర్ (%దీతీశీఔఅ ంబస్త్రుఖతీ)%?లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అంతేగాక వైట్ షుగర్ ఎక్కువగా తీసుకోవడంవల్ల కేలరీలు పెరుగుతాయి. దానివల్ల బరువు కూడా పెరిగే ప్రమాదం ఉంది. కానీ, బ్రౌన్ షుగర్‌ను చెరుకు నుంచి కాకుండా నేరుగా బెల్లం నుంచి సేకరిస్తారు. అందుకే ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. బ్రౌన్ షుగర్‌లో పొటాషియం, జింక్, రాగి, భాస్వరం, విటమిన్ బి-6 వంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు ఆరోగ్యానికి మంచివి.

### బ్రౌన్ షుగర్‌తో ప్రయోజనాలు..

బ్రౌన్ షుగర్ తీసుకోవడంవల్ల జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. దాంతో మలబద్దకం సమస్య కూడా తీరుతుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో అల్లం ముక్క, ఒక టీస్పూన్ బ్రౌన్ షుగర్ కలిపి తీసుకోవాలి. అదేవిధంగా కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లను తగ్గించడానికి బ్రౌన్ షుగర్ సహాయపడుతుంది. ఇందులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది కాబట్టి తిమ్మిర్లతోపాటు నొప్పిని తగ్గిస్తుంది. బ్రౌన్ షుగర్‌లో కేలరీలు తక్కువగా ఉండటంవల్ల బరువు తగ్గడానికి కూడా తోడ్పడుతుంది. అలాగే జీవక్రియలను మెరుగుపరుస్తుంది. అదేవిధంగా బ్రౌన్ షుగర్‌లో విటమిన్ బి6, నియాసిన్, పాంతోతెనిక్ ఆమ్లం, ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం కోసం యాంటీ ఏజింగ్ కాంపోనెంట్?గా పనిచేస్తాయి. అలాగే చర్మంపై మృత కణాలను తొలగించే స్క్రబ్?గా పనిచేస్తాయి. బ్రౌన్ షుగర్ యాంటీ అలర్జీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. అందుకే ఇది ఉబ్బసం రోగులకు చికిత్సలో సాయపడుతుంది. బ్రౌన్ షుగర్ బ్యాక్టీరియా, ఇన్‌ఫెక్షన్‌లతో పోరాడటానికి తోడ్పడే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది.

## ఆరుతడి.. సిరుల దిగుబడి

ధర్పల్లి, ఏప్రిల్ 4 : యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన్న జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### జొన్నకు రూ.5వేల మద్దతు ధర

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ. 5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ. 1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.



EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/